బడ్జెట్‌పై పెదవి విరుపు..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. ఆదాయపు పన్ను కొత్త స్లాబ్‌లో స్వల్ప మార్పులే ఉండడం, రాష్ట్రానికి అరకొరగా నిధులు కేటాయించడంతో వారు నిరాశ చెందారు. ఈ సందర్భంగా పలువురి అభిప్రాయాలు వారి మాటల్లోనే..

– సాక్షి, నెట్‌వర్క్

రాష్ట్రాన్ని విస్మరించారు..



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించినట్లుగా ఉంది. ట్రిపుల్ ఐటీ, ఐఐఎం, ఎన్‌ఐడీల ఊసే లేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కలగానే మిగిలిపోయాయి. కొత్తగా స్మార్ట్ సిటీల ప్రస్తావన లేదు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేదు.

– నీలం రమేశ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ సమన్వయకర్త

తెలంగాణపై వివక్ష..



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ప్రధాన మంత్రి పట్టించుకోలేదు. ఇది దురదృష్టకరం.

– కైలాస్ శ్రీనివాస్‌రావు, డీసీసీ అధ్యక్షుడు, కామారెడ్డి

ఉద్యోగులకు ఊరట లేదు..



కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులకు పెద్ద షాక్ ఇచ్చారు. ఆదాయపు పన్ను స్లాబ్ రేట్లలో పాత రెస్యూమ్‌లో ఎలాంటి మార్పులు లేవు. కొత్త స్లాబ్‌లో స్వల్ప మార్పులే ఉన్నాయి. పాత పెన్షన్ విధానంపై ఊరట కలిగించే అంశం లేకపోవడం నిరాశే..

– అనిల్‌కుమార్, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, కామారెడ్డి

నిరాశాజనకం..



కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టింది. కార్పొరేట్లను సంతృప్తి పరిచేలా ఈ బడ్జెట్ ఉంది. ఆహార భద్రత అంటే బియ్యం, గోధుమలు ఉచితంగా ఇస్తే సరిపోదు. మిగితా నిత్యావసర వస్తువులను తక్కువ ధరకు అందించాలి. తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపారు.

– ఎస్ వెంకట్‌గౌడ్, సీపీఎం జిల్లా కార్యదర్శి

ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలి



గడ్డగుండు తండా అటవీ ప్రాంతంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో కమలాకర్, తదితరులు

ఆయా పంచాయతీల్లో హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం గ్రామాల్లో నర్సరీలను తనిఖీ చేశారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నస్రుల్లాబాద్‌లో..



చిన్నరాంపూర్‌లో..



లింగంపేటలో..



నాగుల్‌గావ్‌లో..



కాస్లాబాద్ గ్రామంలో..

క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



మాచారెడ్డి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం అధికారులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈ సందర్భంగా డీఎల్పీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎంపీడీవో గోపిబాబు, ఎంపీవో నాగరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏపీవో సాయిబాబా ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాలయ్య, పంచాయతీ కార్యదర్శి ఆస్మా, సీఆర్పీ సంజీవ్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆవరణలో మంగళవారం ఎస్సై కోనారెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుల్ వెంకట్ మాట్లాడుతూ సైబర్ మోసాలు అధికమయ్యాయని, బ్యాంక్ పేరుతో వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో సాయి శివ, అంజి, రవి పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం



బాన్సువాడ : ఎస్టీవో కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్టీవోలో సీనియర్ అసిస్టెంట్లు వెంకట్, బిలాల్, వోఎస్ లావణ్యలను గెజిటెట్ హెచ్‌ఎంలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్‌ఎం వెంకటరమణ, కొంతం వెంకన్న, విజయ్‌కుమార్, దుర్గాబాయి తదితరులున్నారు.

పార్టీ కార్యకర్తగా పనిచేస్తా..



రాజంపేట : రాజంపేట గ్రామ బీజేపీ జనరల్ సెక్రటరీ, 157 బూత్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కమ్మరి నాగరాజు తన బాధ్యతల నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు మంగళవారం గ్రామ అధ్యక్షులు గుర్రాల రాముకి రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తగా పనిచేస్తానన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



కామారెడ్డి క్రైం : కామారెడ్డిలోని వాసవి స్కూల్ యాజమాన్యం సహకారంతో అశోక్‌నగర్ కాలనీ రైల్వేగేట్ సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పట్టణ ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ. 70వేల విలువైన 5 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వాసవి స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణకు వెళ్లిన ఉపాధ్యాయులు



కామారెడ్డి రూరల్ : నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా కామారెడ్డికి చెందిన ఉపాధ్యాయులు తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ రాజేంద్రనగర్ శిక్షణ సంస్థలో ఒక రోజు పాటు శిక్షణకు బయలుదేరినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు డా వెంకన్నగారి జ్యోతి జంగం శ్రీశైలం జక్కుల శ్రీనివాస్, ఏసురత్నం, సురేందర్, రజిని తదితరులు ఉన్నారు.

నియామకం



కామారెడ్డి అర్బన్ : ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామానికి చెందిన ఉగ్రవాయి బోలేశ్వర్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ నియామక పత్రం జారీజేశారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుమన్ ఈ మేరకు బోలేశ్వర్‌కు నియామకపత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, అరవింద్, రాజు, భూమయ్య, గంగారాజు తదితరులున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

రాజంపేట : కిశోర బాలబాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ కామారెడ్డి డివిజన్ మానిటరింగ్ కోఆర్డినేటర్ ఎస్ రాణి, సీసీ వంశీకృష్ణలు సూచించారు. మంగళవారం తలమడ్ల, భిక్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతుల విద్యార్థులకు కౌమార దశ శిక్షణలో భాగంగా కౌమార దశలో జరిగే మార్పుల విషయమై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎంపీవోలుగా బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీవో రాజ్ కిరణ్ రెడ్డి



ప్రవీణ్‌కుమార్



మలహరి

భిక్కనూరు : మండల పంచాయతీ అధికారిగా రాజ్ కిరణ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారిగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ దోమకొండకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గాంధారి మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న రాజ్ కిరణ్ రెడ్డిని బదిలీపై వచ్చారు.

దోమకొండకు ప్రవీణ్‌కుమార్

దోమకొండ : దోమకొండ ఎంపీవోగా మంగళవారం ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో భిక్కనూరు ఎంపీవోగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ బదిలీపై ఇక్కడికి రాగా, ఇక్కడ పనిచేసిన తిరుపతి రెడ్డి బదిలీపై రామారెడ్డి మండలానికి వెళ్లారు.

లింగంపేటకు మలహరి..

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల పంచాయతీ అధికారిగా మలహరి మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో నరేష్ తెలిపారు. గతంలో విధులు నిర్వహించిన అబ్బాగౌడ్ బిచ్కుంద మండలానికి బదిలీపై వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన స్థానంలో కామారెడ్డి మండల పరిషత్తు కార్యాలయంలో విధులు నిర్వహించిన మలహరి లింగంపేటకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

నాగిరెడ్డిపేటకు ప్రభాకర్‌చారి



ప్రభాకర్ చారి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల పంచాయతీ అధికారి(ఎంపీవో)గా ప్రభాకర్‌చారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు నాగిరెడ్డిపేట ఎంపీవోగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ మూణ్నెళ్ల క్రితం పదవీ విరమణ పొందారు.

జుక్కల్‌కు అనిత

నిజాంసాగర్(జుక్కల్) : మండల పంచాయతీ అధికారిణిగా అనిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బీర్కూర్‌జీపీ అధికారిణిగా పనిచేసిన అనిత బదిలీపై ఇక్కడకు రాగా, ఇన్‌చార్జీ ఎంపీవోగా పనిచేసిన యాదగిరి పిట్లంకు బదిలీ అయ్యారు.

చంద్రశేఖర్ ఆజాద్ జయంతి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షులు గునిగెరి హన్మాండ్లు దేశసేవలో ఆయన పాత్రను విద్యార్థులకు వివరించారు. ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకోల్‌లో హెల్త్ క్యాంప్



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని అంకోల్ తాండా గ్రామంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు సురేశ్ కుమార్ మాట్లాడుతూ మెడికవర్ ఆస్పత్రి నిజామాబాద్ ఆధ్వర్యంలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించామన్నారు. డాక్టర్ మోహన్, గ్రూప్ వ్యవస్థాపకులు నరేష్, సునీల్ తదితరులున్నారు.

చినుకులకే చిత్తడైన రోడ్డు



భిక్కనూరు : మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వానకు మండలంలోని రోడ్లు దెబ్బతిన్నాయి. రామేశ్వర్‌పల్లి గ్రామం నుంచి తిప్పాపూర్ వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. భిక్కనూ రు నుంచి రాజంపేట వరకు బీటీ రోడ్డు మంజూరైంది. వెంటనే ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజమే..



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని మండల ప్రత్యేకాధికారి రాజారాం అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ముంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి బదిలీపై వెళ్తున్న ఏడుగురు గ్రామ కార్యదర్శులను సన్మానించారు. కొత్తగా ఎంపీవోగా సవితారెడ్డి, గ్రామ కార్యదర్శులుగా విక్రంత్‌సింగ్, రాజేశ్వర్‌రెడ్డి, అనీల్, సౌమ్య, శిరీష్ కుమార్, రేణుక, శ్రీనివాస్ బదిలీపై వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్‌సాజిద్ అలీ, తహసీల్దార్ రహీమొద్దీన్, ఏపీవో మల్లేష్, ఎంపీవో సవిత, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆసరాగా..



భిక్కనూరు : మృతుడి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘంతో పాటు వాసవి క్లబ్ అండగా నిలిచింది. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో వారి కుటుంబం అనాథలుగా మారగా విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ప్రతినిధులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఐదు నెలలకు సరిపోయే నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ కార్యదర్శి శ్రీనివాస్ ప్రతినిధులు బాలాజీ గంగయ్య శ్రీనివాస్ రమేష్ రాజు తదితరులు ఉన్నారు.

వైభవంగా బోనాల పండుగ

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో మంగళవారం ప్రజలు బోనాల పండగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది పాడిపంటలు బాగుండాలని కోరుకున్నారు.



మద్నూర్‌లో బోనాలతో వెళ్తున్న భక్తులు

ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

మాచారెడ్డి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న విజయ లక్ష్మి అనే ఉపాధ్యాయురాలు బదిలీపై భవానీపేట మండలం పాల్వంచ వెళ్లారు. ఈ మేరకు మంగళవారం ఉపాధ్యాయులు విజయలక్ష్మికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అశోక్ కుమార్, ఉపాధ్యాయురాళ్లు విజయ జ్యోతి సౌజన్య ఉన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడి గ్రామంలో మంగళవారం కళాబృందం ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తమ ఇంటిముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత ఆంగ్ల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తూలను పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు మండల సమాఖ్య సమావేశం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఈనెల 24వ తేదీన బుధవారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం రవీందర్ తెలిపారు. ఉదయం 10గంటలకు మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదబాయి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుందని సూచించారు.

నేడు గ్యాస్ట్రో ఉచిత వైద్య శిబిరం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి గోదాం రోడ్డులోని వేద గ్యాస్ట్రో లివర్ కేర్ ఆస్పత్రిలో ఈనెల 24న బుధవారం గ్యాస్ట్రిక్, అల్సర్, లివర్ సమస్యలతో బాధపడే వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ప్రతినిధి భోగి రవి తెలిపారు. రూ. 500 తో రూ. 5,800 విలువైన ఎండోస్కోపి, కొలనోస్కోపి, ల్యాబ్ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వివరాలకు 80006 00330 నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

'కార్మికుల కోసం బీఎంఎస్ అంకితం'



కామారెడ్డి అర్బన్: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 'దేశం కోసం పనిచేస్తాం–పనికి తగిన వేతనం సాధిస్తాం' అనే నినాదంతో దేశభక్తి, జాతీయభావంతో జాతీయస్థాయిలో కార్మికుల కోసం అంకితమైందని బీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ సందుగారి రవీందర్‌రెడ్డి అన్నారు. బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రవీందర్‌రెడ్డి మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేశారు. బీఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.లచ్చయ్య, ఉపాధ్యక్షులు బాలాగౌడ్, పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి చంద్రశేఖర్, వర్కింగ్ అధ్యక్షుడు బాలరాజ్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలో మంగళవారం ఆటోయూనియన్ సభ్యులు బీఎంఎస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి బర్త్‌డే



బాన్సువాడ/నస్రుల్లాబాద్/బాన్సువాడ రూరల్ : మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బాన్సువాడ, బీర్కూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసిన నాయకులు ఆస్పత్రిలో రోగులకు పంపిణీ చేశారు. అన్నదాన చేశారు. బీర్కూర్‌లో హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. నస్రుల్లాబాద్ మండలంలోని నెమ్లి షిర్డీ సాయి ఆలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి బర్త్‌డే సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు పుస్తకాలు పంచారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్క శ్రీనివాస్, మాజీ ఎంపీ విఠల్ తదితరులున్నారు. బాన్సువాడ రూరల్ మండలంలోని దేశాయిపేట్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో పోచారం భాస్కర్‌రెడ్డి బర్త్‌డ డే సందర్భంగా కేక్ కట్ చేశారు.

సంక్షిప్తం

ఉపాధ్యాయుల హర్షం

కామారెడ్డి అర్బన్ : పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి జి హర్షవర్ధన్‌రెడ్డి కృషితోనే 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగిందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏ మనోహర్‌రావు అన్నారు. మంగళవారం మొబైల్ ద్వారా హర్షవర్ధన్‌రెడ్డితో 317జీవో బాధిత ఉపాధ్యాయులు మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ జిల్లా ప్రధానకార్యదర్శి జే లక్ష్మీరాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్వార్టర్‌కు రూ. 20 నుంచి రూ. 50 వరకు, బీర్లకు రూ. 20 నుంచి రూ.40 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు మామూలుగా తీసుకుంటున్నారు. అధికారులు స్పందించి మద్యం ధరలను నియంత్రించాలన్నారు.

గుర్తింపు లేని స్కూళ్లలో చేర్పించవద్దు

కామారెడ్డి రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ గుర్తంపులేని ప్రైవేట్ పాఠశాలలు జీనియాస్ స్కూల్, ప్రెసిడెన్సియల్ స్కూళ్లలో పిల్లల్ని చేర్పించవద్దని ఎంఈవో ఎల్లయ్య సూచించారు. భవిష్యత్తులో పిల్లలకి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈవో సూచించారు.

లింగంపేటలో ఆరోగ్య శిబిరం

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని జీపీలో మంగళవారం ఆరోగ్యశిబిరం నిర్వహించినట్లు కార్యదర్శి శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలడంతో జీపీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 65మందికి పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యురాలు హిమబిందు పర్యవేక్షణలో రోగులను పరీక్షించారు. తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'లయన్స్' ఆధ్వర్యంలో..

పిట్లం(జుక్కల్) : పిట్లం మండలంలోని అన్నారంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణురాలు శ్రావణి 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్‌సభ్యులుపాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

భిక్కనూరు/ఎల్లారెడ్డి : రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని భిక్కనూరు, ఎల్లారెడ్డి మండల వ్యవసాయ అధికారులు రాధ, హరీశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జూన్ 28వ తేదీలోగాపట్టా పాస్ బుక్స్ పొందిన రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులు 14 ఆగస్టు 1965 నుంచి 14 ఆగస్టు 2006 మధ్య జన్మించి ఉండాలన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా వారి స్థానంలో కొత్తగా పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వచ్చినట్లు ఎంపీవో ప్రకాష్ మంగళవారం తెలిపారు. మండలంలోని కల్యాణి జీపీకి సుధారాణి, మాచాపూర్‌కు కృష్ణమూర్తి, బ్రాహ్మణపల్లికి అబ్దుల్ మజీద్ సిద్ధిఖీ, మీసాన్‌పల్లికి రాజు, మల్కాపూర్‌కు ప్రదీప్, అల్మాజీపూర్‌కు వినోద, దావల్‌మలకపల్లికి అశోక్ బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899